sms
Pharmaceuticals Limited

Registered & Corporate Office :
Plot No. 72, H. No. 8-2-334/3 & 4, Road No. 5,
Opp. SBI Executive Enclave, Banjara Hills,
Hyderabad - 500 034, Telangana, INDIA.
Tel : +91-40-2525 9999, Fax : +91-40-2525 9889
CIN : L24239TG1987PLC008066
Email: info@smspharma.com, www.smspharma.com

Date: 11th August, 2025

To
The Manager,
Corporate Filings Department,
BSE Limited,
Phiroze Jeejeebhoy Towers,
Dalal Street,
Mumbai- 400 001.

The Manager,
Listing Compliance Department,
National Stock Exchange of India Ltd.
Exchange Plaza, Plot no. C/1, G Block,
Bandra-Kurla Complex, Bandra (E),
Mumbai - 400 051.

Security Code: 532815

Symbol: SMSPHARMA

Dear Sir/Madam,

Sub: Newspaper cuttings of published financial results for first quarter ended 30th June, 2025

Pursuant to Regulation 47 read with Regulation 33, we enclose copies of the newspaper advertisements published in The Financial Express (English), and in Andhra Prabha (Telugu), on 10th August, 2025 regarding the unaudited Standalone & Consolidated Financial Results for the first quarter ended 30th June, 2025.

This information is also being made available on the website of the Company www.smspharma.com.

Please take the above intimation on your records.

Thanking you

Yours faithfully

For SMS Pharmaceuticals Limited

THIRUMALESH TUMMA

Digitally signed by THIRUMALESH TUMMA
Date: 2025.08.11 11:17:56 +05'30'

Thirumalesh Tumma
Company Secretary

shanti OVERSEAS (INDIA) LTD. — synthesizing organically

CIN : L74110MP2011PLC025807
Regd. Office: Office no. 10, Khajuri Bazar, Indore, Madhya Pradesh - 452002.
Tel.: +91 731 4020586, +91 731 4020587
E-mail : cs@shantioverseas.com | **Website :** www.shantioverseas.com

STATEMENT OF AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND FINANCIAL YEAR ENDED JUNE 30, 2025

The Board of Directors of the Company, at its Meeting held on Friday, August 08, 2025 have, inter-alia approved the unaudited financial results (standalone and consolidated) of the Company, for the quarter and financial year ended June 30, 2025.

The results, along with the Limited Review Report thereon, have been posted on the Company's website at https://www.shantioverseas.com and on the website of the stock exchange where the Company's shares are listed i.e. at www.nseindia.com. Also, it can be accessed by scanning the QR code.

For and on behalf of the Board of Directors of Shanti Overseas (India) Limited
Sd/-
Manish Harishankar Dubey
Director
DIN: 09582612

Place: Indore
Date: August 08, 2025

Note: The above intimation is in accordance with Regulation 33 read with Regulation 47(1) of the SEBI (Listing Obligation & Disclosure Requirements) Regulations, 2015.

SMS PHARMACEUTICALS LIMITED

CIN :L24239TG1987PLC008066
Registered office: Plot.No. 72 H.No. 8-2-334/3&4, Road No. 5 Opp. SBI Executive Enclave, Banjara Hills, Hyderabad, Telangana 500034 IN
Phone.No: 040-35359999/64, **Website:** www.smspharma.com; **Email:** cs@smspharma.com

Extract of Financial Results for the Quarter Ended 30th June, 2025

(₹ in Lakhs)

Sl. No.	Particulars	Standalone			Consolidated		
		Quarter ended 30.06.2025 (Unaudited)	Quarter ended 30.06.2024 (Unaudited)	Year ended 31.03.2025 (Audited)	Quarter ended 30.06.2025 (Unaudited)	Quarter ended 30.06.2024 (Unaudited)	Year ended 31.03.2025 (Audited)
1	Total Income from Operations (net)	19,664.02	16,581.90	78,897.25	19,664.02	16,581.90	78,897.25
2	Profit from Ordinary Activities before Tax	2,386.18	2,178.39	9,332.05	2,436.90	2,183.02	9,233.75
3	Profit from Ordinary Activities after Tax (after Extraordinary Items)	1,820.75	1,632.83	6,838.12	2,049.05	1,647.94	6,913.50
4	Total Comprehensive Income for the quarter (comprising profit/Loss) for the quarter (after tax) and other comprehensive items)	1,811.31	1,631.38	6,787.77	2,040.25	1,646.87	6,861.05
5	Equity Share Capital (Face value of share: ₹ 1/- each)	886.52	846.52	886.52	886.52	846.52	886.52
6	Reserves (excluding Revaluation Reserve as per Balance Sheet) ₹ 1/- each	-	-	66,420.45	-	-	63,077.91
7	Earnings per share (before extraordinary items - (Not annualized) a) Basic/Diluted (in ₹)	2.05	1.93	8.07	2.31	1.95	8.16

The Company did not have any exceptional or Extraordinary items during the given period.

Notes:

1 The above Standalone and consolidated Financial Results have been reviewed and recommended by the Audit Committee in its meeting held on 08.08.2025 and approved by the Board of Directors in their meeting held on 09.08.2025 and Statutory Auditors of the Company have carried out a Limited Review.

2 These results have been prepared in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 (Ind AS) prescribed Under Section 133 of the Companies Act, 2013 and other recognized accounting practices and policies to the extent applicable.

3 The above is an extract of detailed format of quarterly / annual financial results filed with the stock exchanges under regulation 33 of the SEBI (LODR) Regulations, 2015. The full format of quarterly / annual financial results are available on the website of the Stock Exchanges of BSE **www.bseindia.com** (ID: 532815) or NSE **www.nseindia.com** (SMPHARMA) and companies website **www.smspharma.com**.

By order of the Board
For **SMS Pharmaceuticals Limited**
Ramesh Babu Potluri
Chairman & Managing Director
(DIN:00166381)

Place: Hyderabad
Date: 09.08.2025

CONCORD enviro

CONCORD ENVIRO SYSTEMS LIMITED

Regd Office: 101, HDIL Tower, Anant Kanekar Marg, Bandra (East), Mumbai - 400051, India. | **Tel no. :** +91 22-6704 9000
Email id - cs@concordenviro.in | **Website:** www.concordenviro.in | **CIN:** L45209MH1999PLC120599

EXTRACT OF UNAUDITED CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED JUNE 30, 2025

(₹ in million)

Sr. No.	Particulars	Consolidated			
		Quarter ended			Year ended
		June 30, 2025 (Unaudited)	March 31, 2025 (Unaudited)	June 30, 2024 (Unaudited)	March 31, 2025 (Audited)
1	Total Income	1,174.48	2,096.74	1,040.43	5,991.63
2	Net profit / (loss) for the period from continuing operations (before tax, exceptional and/or extraordinary items)	58.09	519.76	(25.26)	644.65
3	Net profit / (loss) for the period from discontinued operations (before tax, exceptional and/or extraordinary items)	(10.19)	(13.57)	(17.93)	(67.00)
4	Net profit / (loss) for the period from continuing operations and discontinued operations (after tax, exceptional and/or extraordinary items)	41.19	471.31	(43.74)	514.93
5	Total comprehensive income / (loss) for the period [(Comprising Profit/(loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	48.84	447.71	(51.27)	490.45
6	Paid-up equity share capital	103.48	103.48	91.00	103.48
7	Reserves (excluding Revaluation Reserve)				5,233.27
8	Earnings per equity share (Face value of ₹ 5/- each) (quarterly EPS is not annualised) from continuing operations				
	Basic / Diluted	2.48	23.43	(1.41)	30.84
9	Earnings per equity share (Face value of ₹ 5/- each) (quarterly EPS is not annualised) from discontinued operations				
	Basic / Diluted	(0.49)	(0.66)	(0.99)	(3.55)
10	Earnings per equity share (Face value of ₹ 5/- each) (quarterly EPS is not annualised) from continuing operations and discontinued operations				
	Basic / Diluted	1.99	22.77	(2.40)	27.29

Notes:

1 Information of Unaudited Standalone Financial Results of the Company is as under:

(₹ in million)

Sr. No.	Particulars	Standalone			
		Quarter ended			Year ended
		June 30, 2025 (Unaudited)	March 31, 2025 (Unaudited)	June 30, 2024 (Unaudited)	March 31, 2025 (Audited)
A	Total Income	179.38	240.95	85.73	599.28
B	Net profit / (loss) for the period (before tax, exceptional and/or extraordinary items)	52.58	24.96	2.40	40.18
C	Net profit / (loss) for the period (after tax, exceptional and/or extraordinary items)	39.52	18.80	2.26	31.32

2 The above is an extract of the detailed format of Consolidated and Standalone financial results for the quarter ended June 30, 2025 filed with Stock Exchanges under Regulation 33 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the above Financial Results are available on the websites of Stock Exchanges (www.bseindia.com and www.nseindia.com) and company's website at (www.concordenviro.in). The same can be accessed by scanning the QR code provided below.

3 The Consolidated and Standalone financial results for the quarter ended June 30, 2025 have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at their respective meetings held on August 08, 2025.

For **CONCORD ENVIRO SYSTEMS LIMITED**
Sd/-
Prerak Goel
Executive Director
DIN: 00348563

Place: Mumbai
Date: August 08, 2025

Adfactors 362/25

HAPPY FORGINGS LIMITED

CIN : L28910PB1979PLC004008
Registered Office : B-XXIX, 2254/1, Kanganwal Road, P O Jugiana, Ludhiana, Punjab, India, Telephone: +91 161 5217162
Email: complianceofficer@happyforgingsltd.co.in / Website: www.happyforgingsltd.com

Extract of Unaudited Statement of Standalone and Consolidated Financial Results for the quarter ended June 30, 2025

(Figures in ₹ Lakhs, except per share data)

Particulars	STANDALONE				CONSOLIDATED			
	Quarter ended			Year ended	Quarter ended			Year ended
	30.06.2025 Un-Audited	31.03.2025 Un-Audited	30.06.2024 Un-Audited	31.03.2025 Audited	30.06.2025 Un-Audited	31.03.2025 Un-Audited	30.06.2024 Un-Audited	31.03.2025 Audited
Total income from operations	36,415.49	36,211.61	34,912.87	144,646.28	36,415.38	36,199.81	34,907.21	144,634.48
Net Profit /(loss) for the period (before Tax, exceptional and/or extraordinary items)	8,864.54	8,968.44	8,588.09	35,967.41	8,864.33	8,956.37	8,582.43	35,955.34
Net Profit /(loss) for the period (before Tax after exceptional and/or extraordinary items)	8,864.54	8,968.44	8,588.09	35,967.41	8,864.33	8,956.37	8,582.43	35,955.34
Net Profit /(loss) for the period (after Tax after exceptional and/or extraordinary items)	6,569.02	6,776.84	6,385.64	26,757.46	6,568.81	6,763.01	6,379.98	26,743.63
Total comprehensive income for the period (comprising Profit/ (Loss) for the period (after Tax) and other Comprehensive Income (after Tax)	6,107.40	6,653.27	6,575.39	26,907.86	6,107.19	6,639.44	6,569.73	26,894.03
Equity Share Capital	1,885.72	1,884.84	1,884.10	1,884.84	1,885.72	1,884.84	1,884.10	1,884.84
Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous Year	-	-	-	183,083.80	-	-	-	183,069.77
Earning per equity share of face value of ₹ 2/- each	-	-	-	-	-	-	-	-
Earning per share (Basic) (in ₹)	6.97	7.19	6.78	28.40	6.97	7.18	6.77	28.39
Earning per share (Diluted) (in ₹)	6.96	7.19	6.77	28.39	6.96	7.18	6.76	28.37

Note:

1. The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchange (s) under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations , 2015.
2. The above financial results have been reviewed and recommended by the Audit Committee and have been approved and taken on record by the Board of Directors at its meeting held on 9th August 2025.
3. The full format of the financial results are available on the website of the Company, and on the website of stock exchanges, BSE and NSE. The same can be accessed by scanning the QR code provided below:

For and on behalf of the Board of Directors
Sd/-
Ashish Garg
Managing Director
DIN: 01829082

Date: 9th August, 2025
Place: Ludhiana

Godrej

GODREJ SEEDS AND GENETICS LIMITED

CIN : U01403MH2011PLC218351
Regd. Office: Godrej One,3rd Floor, Pirojshanagar, Eastern Express Highway, Vikhroli, Mumbai - 400 079

EXTRACT OF UNAUDITED STANDALONE FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED JUNE 30, 2025

(Amounts in ₹ Crore)

Particulars	Quarter Ended		Year Ended	
	30-Jun-25 Unaudited	31-Mar-25 Unaudited (refer note 3 below)	30-Jun-24 Unaudited (refer note 3 below)	31-Mar-25 Audited
Total Income from Operations	17,364.82	30,628.05	17,549.69	84,357.34
Net Profit for the period before Tax	8,654.10	11,828.53	29,158.91	68,169.49
Net Profit after Tax	5,614.10	8,754.26	21,814.53	56,690.71
Total Comprehensive Income for the period (Comprising Profit) for the period (after tax) & Other Comprehensive Income (after tax)	17,832.15	6,643.92	21,814.53	56,623.74
Paid-up Equity Share Capital (Face value - ₹ 10 per share)	6.78	6.78	6.78	6.78
Reserves (excluding Revaluation Reserve)	1,67,268.29	1,49,369.16	1,14,697.91	1,49,369.16
Securities Premium	9,886.81	9,886.81	-	9,886.81
Net worth	1,67,953.52	1,50,054.39	1,15,383.14	1,50,054.39
Outstanding Net Debt	1,72,791.77	1,26,076.91	-	1,26,076.91
Debt/Equity Ratio	1.03	0.84	-	0.84
Earnings per share (In ₹) (Not Annualised)				
(a) Basic	8,274.77	12,903.15	32,153.48	82,141.40
(b) Diluted	81.93	127.76	318.35	813.29
Capital Redemption Reserve	105.23	105.23	-	105.23
Debenture Redemption Reserve	-	-	-	-
Debt Service Coverage Ratio	2.61	4.49	-	11.13
Interest Service Coverage Ratio	2.61	4.49	-	11.13

Notes:

1 The above Statement of Unaudited Financial Results which are published in accordance with Regulation 52 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, as amended (the "Financial Results"), have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at their respective meetings held on August 8, 2025. The financial results are prepared in accordance with the Indian Accounting Standards (Ind-AS) as prescribed under section 133 of the Companies Act, 2013, read with the relevant rules thereunder and other accounting principles generally accepted in India. The above results have been reviewed by the Statutory Auditors of the Company who have issued an unmodified opinion vide their review report thereon.

2 Subsequent to the quarter end, the Company has issued and listed unsecured non-convertible debentures amounting to ₹. 200,000.00 lakh on the National Stock Exchange of India in accordance with SEBI Master Circular no. SEBI/HO/DDHS/PoD1/P/CIR/2024/54 dated May 22, 2024. As at June 30, 2025, the provisions of Regulation 52 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, as amended ("SEBI LODR"), are not applicable to the Company. However, the Company has, of its own accord, opted to comply with the requirements of Regulation 52 of the SEBI LODR and accordingly has disclosed the information required to be disclosed in terms of the said Regulation 52.

3 The figures for the quarters ended June 30, 2024, and March 31, 2025, as reported in these Financial Results, are based on Management certified numbers and have neither been audited nor subjected to a review by the Statutory Auditors of the Company.

4 The above is an extract of the detailed format of the Quarterly Financial Results filed with Stock Exchanges under Regulations 33 and 52 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements), 2015. The full format of the Quarterly Financial Results are available on the Stock Exchanges websites i.e., National Stock Exchange of India Limited (URL: www.nseindia.com) and BSE India Limited (URL: www.bseindia.com) and on the Company's website (URL: https://www.godrejseedsandgenetics.com/). The same can also be accessed by scanning the QR Code provided below.

By Order of the Board
For Godrej Seeds and Genetics Limited
Sd/-
Tanya Dubash
DIN: 00026028

Place: Mumbai
Date : August 08, 2025

పెద్దసారు ఆదేశాలు.. చిన్న సార్ల బేఖాతర్

- రాష్ట్ర వ్యాప్తంగా 55వేల కేసుల పెండింగ్
- ఏటా పెరుగుతున్న పెండింగ్ కేసుల సంఖ్య
- మచ్చుకైనా కనిపించని జీరో పెండింగ్ ఠాణాలు
- ప్లాన్ ఆఫ్ యాక్షన్ పాటించని ఎస్‌హెచ్‌ఓలు
- పెండింగ్ కేసులకు ఎస్‌హెచ్‌ఓలను బాధ్యులను చేస్తూ చర్యలు

హైదరాబాద్,ఆంధ్రప్రభ క్రైం బ్యూరో: రాష్ట్రంలో పేరుకుపోయిన పెండింగ్ కేసులపై పోలీసుశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలను ఎస్‌హెచ్‌ఓస్థాయి అధికారులు పాటించడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గడచిన రెండేళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఠాణాలలో 55వేల కేసులు పరిష్కారానికి నోచుకోలేదని పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో ఇటీవలి క్రైం మీటింగ్‌లో పెండింగ్ కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసులపై డీజీపీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలియవచ్చింది. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని డీజీపీ ఆదేశించినట్లుగా సమాచారం. వివిధ కేసులలో నిందితుల వారెంట్లను క్లియర్ చేయనిపక్షంలో ఆయా ఠాణాల ఎస్‌హెచ్‌ఓలపై చర్యలు తీసుకోవాలని డీసీపీలకు ఆదేశాలిచ్చినట్లు సమాచారం. పోలీసు బాసులు ఆదేశాలిచ్చినా కింది స్థాయి అధికారులు వాటిని అమలు చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏటా నేర నివేదికలో పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఎస్ఓటీ, టాస్క్‌ఫోర్స్ అధికారులు ఛేదించిన కేసులను ఆయా పోలీస్ స్టేషన్‌లలో పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎస్ఓటీ, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్న కేసులలో ఛార్జిషీట్ వేయడం, మిగిలిన నిందితులను అదుపులోకి తీసుకోవడంలో ఆయా పరిధిలోని పోలీస్‌స్టేషన్‌ల సిబ్బంది అలసత్వం చూపిస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. దీంతో ఈ తరహా కేసులు సైతం పెండింగ్ కేసుల జాబితాలో చేరుతున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపడంతో పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఉన్నతాధికారు లకు డీజీపీ తాజాగా మరోసారి ఆదేశాలిచ్చారు. ఇందులో భాగంగా పలు కేసులలో తప్పించుకుని తిరుగుతున్న నిందితులను అదుపులోకి తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, పెండింగ్ వారెంట్లను క్లియర్ చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా వివాదాస్పదంగా ఉన్న కేసులపైనా ప్రత్యేక దృష్టి సారించాలని, కేసుల పురోగతి కోసం ఆయా కేసులను తిరిగి మొదటి నుంచి దర్యాప్తు చేపట్టాలని సూచించినట్లు తెలుస్తోంది. వరంగల్ రేంజ్, సీఐడీ విభాగంలో పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం మాదిరిగా మిగిలిన ప్రాంతాలలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసుకోవాలని డీజీపీ సంబంధితఅధికారులకు సూచించారు.

ఏళ్ల తరబడి పెండింగ్..

రాష్ట్రంలో 2014 నుంచి 2024 వరకు కొన్ని కీలక కేసుల దర్యాప్తు ఇప్పటికీ పూర్తి కాలేదన్న విషయాన్ని పోలీసు బాసులు గుర్తించారు. చిన్నపాటి కేసులకు సంబంధించి ఆధారాలు దొరకని పక్షంలో అదే విషయాన్ని న్యాయస్థానానికి తెలిపి అర్థవంతమైన ముగింపు పలకాలని పోలీసుల బాసులు సూచిస్తున్నారు. రాజకీయ ఒత్తిళ్లతో నమోదైన వందలాది కేసులకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని, ఈ తరహాకేసులను గుర్తించి న్యాయసలహా తీసుకుని ఆ కేసులన్ని మూసివేయాలని పోలీసులు భావిస్తున్నారు .రాష్ట్రంలో పెండింగ్ కేసులపై ప్రతీవారం సమీక్ష నిర్వహించి నివేదిక సమర్పించాలని పలుమార్లు పోలీసు బాసులు ఆదేశాలిచ్చినా ఫలితం కానరావడం లేదు.

ప్రతీ ఠాణాలో 10శాతం పెండింగ్ కేసులు

రాష్ట్రంలో సంవత్సరానికి సగటున లక్షన్నర కేసులు నమోదవుతుండగా ప్రతీ ఠాణాలో 10 శాతం మేరకు పెండింగ్ కేసులుగా మారుతున్నాయని పోలీసు బాసులు గుర్తించారు. కేవలం ఎస్‌హెచ్‌ఓల అలసత్వం కారణంగా పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతోందని ఎస్‌బీ అధికారుల నివేదికలో పేర్కొంటున్నారు. సైబర్‌క్రైం, సీఐడి, సీసీఎస్‌ల లోనూ పెండింగ్ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నట్లు ఆ విభాగాల అధిపతులు వివరిస్తున్నారు. సైబర్ నేరాలలో నిందితులను పట్టుకో వడం కష్టతరం గా మారుతోందని, నిందితుల ఆచూకీ స్పష్టంగా తెలియకపోవడంతో ఆయా కేసులను పెండింగ్‌లో ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొంటు న్నారు. హైదరాబాద్ సైబర్‌క్రైం స్టేషన్‌లలో వేలాది కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు పోలీసు అధికారుల దృష్టికి రావడంతో.. ఆయా కేసు పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు.

అన్ని రాష్ట్రాల్లో.. డీమ్డ్ వర్సిటీలు

ప్రపంచానికి డాక్టర్లు, ఇంజనీర్లను అందిస్తా

- ఈ రాజకీయాలు ఇక వద్దు బాబోయ్
- నాకు 73 ఏళ్లు.. ఇంకే పార్టీలోకి వెళ్లమంటారు
- ఎంపీగా, తెలంగాణ మంత్రిగా పనిచేశాను.. ఇప్పుడు ఎమ్మెల్యేని
- మీడియాతో మాజీ మంత్రి మల్లారెడ్డి చిట్‌చాట్

హైదరాబాద్,ఆంధ్రప్రభ బ్యూరో: మాజీ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే.. విద్యా సంస్థల అధిపతి చామకూర మల్లారెడ్డి పెద్ద బాంబు పేల్చారు. తనకిక రాజకీయాలొద్దు బాబోయ్ అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రస్తుతం తాను బీజేపీ వైపా, టీడీపీ వైపా, బీఆర్ఎస్ వైపా అన్నది కాదు.. అసలు రాజకీయాలకే స్వస్తి పలకాలని అనుకుంటున్నానని చెప్పారు. నేను బీఆర్ఎస్‌లో ఉన్నా.. ఇప్పుడు వేరే పార్టీ వైపు చూసేలా లేను.. 73 ఏళ్లు వచ్చాయి, లోక్‌సభ సభ్యుడిగా, తెలంగాణ మంత్రిగా పనిచేశాను.. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నా ఇంకా మూడేళ్ల పదవీకాలం ఉంది.. అప్పటికి నా వయసు 76.. ఈ వయసులో పార్టీ మారుతానని ఎలా అనుకుంటున్నారు.. అని నిలదీశారు. రాజకీయాలే వదిలేద్దామని అనుకుంటున్నాను, ప్రపంచానికి అవసరమైన వైద్యులను, ఇంజనీర్లను తయారు చేసి అందించాలన్నదే భవిష్యత్ ప్రణాళిక అని చెప్పారు. మల్లారెడ్డి హెల్త్ కేర్ నేతృత్వంలో పేద రోగులకు ఔషధాలు అందుబాటులో ఉండేలా వన్ హెల్త్ పేరుతో మెడికల్ షాపులను ప్రారంభిస్తున్నానని ప్రకటించారు. ఎంఆర్పీ ధరలకే మందులను అమ్మాలని లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పారు. త్వరలో 108 మాదిరిగా 50 అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. ఢిల్లీ సమీపంలోని గురుగ్రాంలో 50ఎకరాల్లో మల్లారెడ్డి డీమ్డ్ వర్సిటీని ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి లక్నోలో ఆర్టిఫీషియల్ సిటీని ఏర్పాటు చేస్తున్నారని అందులో మల్లారెడ్డి విద్యా సంస్థలు భాగస్వామ్యం అవుతున్నాయని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లోనూ విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

లీగల్ నోటీసులకు భయపడను

- ఫోన్ ట్యాపింగ్ విచారణపై నమ్మకం లేదు
- సీబీఐ విచారణ కోరడానికి అనేక కారణాలున్నాయి: బండి సంజయ్

కరీంనగర్, ఆంధ్రప్రభ: కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడేది లేదని, ఫోన్ ట్యాపింగ్ విచారణపై తనకు నమ్మకం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. సీబీఐ విచారణ కోరడానికి అనేక కారణాలున్నాయని, తడిబట్టలతో ఏ గుడిలో అయినా ప్రమాణం చేయడానికి తాను రెడీగా ఉన్నానని సవాల్ చేశారు. శనివారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. "మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష.. మా దోపిడీకి మీరు రక్ష" అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకరికొకరు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని తెలిసినా.. కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడానికి ఆ రెండు పార్టీల మధ్యనున్న 'రక్ష' బంధమే కారణమన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను కేబినెట్‌లో చర్చించడానికి రెడీగా ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్‌లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. ఇక.. రాజకీయాల్లో నేరుగా తనను ఎదుర్కొనే దమ్ములేక, లీగల్ నోటీసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు.

సర్‌ఛార్జీల భారం అడుగుతున్న డిస్కంలు

- యూనిట్‌కు 35 పైసలు... అక్టోబర్ నుంచి అమలు చేయాలని ఈఆర్సీకి ప్రతిపాదనలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: విద్యుత్ వినియోగదారులపై మరో భారం ముందుకొస్తోంది. ఓపెన్ యాక్సెస్ విధానంలో కరెంటు కొంటున్న వినియోగదారుల నుంచి యూనిట్‌కు 35 పైసల చొప్పున సర్‌ఛార్జీ వసూలు చేస్తామంటూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించాయి. వచ్చే అక్టోబరు నెల 1 నుంచి 2026 మార్చి 31 వరకు ఈ సర్‌ఛార్జీ వసూలుకు అనుమతించాలని రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్‌సీ)ని కోరాయి.గతేడాది (2024) అక్టోబరు 1 నుంచి 2025 మార్చి 31 వరకు తెలంగాణలో 25.47 కోట్ల యూనిట్ల కరెంటును ఓపెన్ యాక్సెస్ విధానంలో కొన్నామని డిస్కంలు తెలిపాయి. తద్వారా తమకు నష్టం వచ్చిందని, ఈమేరకు సర్‌ఛార్జి వసూలుకు అనుమతించాలని విన్నవించాయి. విద్యుదుత్పత్తి కేంద్రాల(థర్మల్‌పవర్ ప్లాంట్స్) నుంచి డిస్కంలు కరెంటును కొనుగోలు చేసి ప్రజలకు సరఫరా, పంపిణీ చేస్తాయి. ఇందుకోసం ముందుగానే పాతికేళ్లపాటు స్థిరఛార్జి చెల్లిస్తామని విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పీపీఏ) చేసుకుంటాయి. రాష్ట్ర డిస్కంలకు దీర్ఘకాలిక ఒప్పందాల ద్వారా నేరుగా 9,633 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం అందుబాటులో ఉంది. మెగావాట్‌కు సగటున రూ.61 లక్షల చొప్పున స్థిరఛార్జి కింద నగదు చెల్లింపులు చేస్తున్నాయి.

ఓపెన్ యాక్సెస్‌లో విద్యుత్ కొనుగోలు

కరెంటును సరఫరా, పంపిణీచేయడానికి అదనంగా రవాణా ఖర్చు యూనిట్‌కు 72 పైసలవుతోంది. వినియోగదారులు బహిరంగ మార్కెట్‌లో కరెంట్ కొనేందుకు ఓపెన్ యాక్సెస్ కింద అనుమతిస్తారు. భారీ పరిశ్రమలు ఈ పాలసీ కింద కరెంటు కొనుగోలు చేస్తుంటాయి. ఎవరైనా ఓపెన్ యాక్సెస్‌లో నేరుగా కొన్నా తాము సరఫరా, పంపిణీ ఖర్చులు చెల్లించక తప్పదని, దీంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని డిస్కంలు పేర్కొంటున్నాయి.

గత ఆర్థిక సంవత్సరం అక్టోబరు నుంచి మార్చి వరకు వాటిల్లిన నష్టం మేరకు సర్‌ఛార్జి వసూలుకు అనుమతించాలని డిస్కంలు విద్యుత్ నియంత్రణ మండలిని కోరాయి. యూనిట్‌కు 35 పైసలు సర్‌ఛార్జి వసూలుకు డిస్కంలు అనుమతి కోరాయని, త్వరలో ఈ విషయంపై దీని తీర్పును వెల్లడిస్తామని ఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ నాగార్జున్ అంటున్నారు.

అట్టడుగున తెలంగాణ డిస్కంలు...

దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరుతో పోలిస్తే తెలంగాణ డిస్కంలు అట్టడుగున ఉన్నాయి. మొత్తం 53 డిస్కంల పనితీరును జాతీయ స్థాయిలో మదింపు చేస్తే ముంబయి, ఢిల్లీ, గుజరాత్, ఒడిశా, హరియాణాకు చెందిన 14 సంస్థలకు మాత్రమే ఏ ప్లస్ గ్రేడ్ వచ్చింది. మరో 4 ఏ, 7 డిస్కంలకు బి, 13 డిస్కంలకు బి మైనస్, 11 సంస్థలకు సి గ్రేడ్ రాగా మిగిలిన వాటికి సీ మైనస్ ర్యాంకు వచ్చింది.టీజీఎస్పీడీసీఎల్ డిస్కంకు 19.9, టీజీఎన్పీడీసీఎల్ డిస్కంకు 17.9 శాతం పర్సంటైల్ మాత్రమే వచ్చింది.

వైద్య విధాన పరిషత్‌కు మాయరోగం

- నత్తనడకన ఆస్పత్రుల ఆధునీకరణ
- రూ.2వేల కోట్లతో హాస్పిటళ్ల అప్‌గ్రేడేషన్
- పర్యవేక్షణ లేక ముందుకుసాగని పనులు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆస్పత్రుల ఆధునీకరణకు ప్రాధాన్యత కల్పిస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విధాన పరిషత్ ఆధీనంలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఆసుపత్రిలో అవసరమైన పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.2043.42 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఈ నిధులతో 89 ఆసుపత్రుల ఆధునీకరణతో పాటు అదనపు వసతులను చేపట్టనున్నది. 89 పనుల్లో 20 శాతం పనులు మాత్రమే పురోగతిలో ఉన్నాయి. మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

టీజీఎంఎస్ఐడీసీ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపడుతున్న ఆసుపత్రుల ఆధునీకరణ పనుల్లో పర్యవేక్షణ కొరవడింది. 10 ఉమ్మడి జిల్లాలకు ఒక ఏఈ పర్యవేక్షణ మాత్రమే ఉండడంతో భారంగా మారుతోంది. ఓ వైపు నిధుల కొరత.. మరోవైపు పర్యవేక్షణ లోపం రోగులకు శాపంగా మారింది. ప్రభుత్వం మంజూరు చేసిన 89 ఆధునీకరణ పనుల్లో 27 పనులు చేపట్టగా 40 శాతం నుంచి 90 శాతం వరకు పనులు జరిగినట్లు ఇంజనీరింగ్ శాఖ నివేదికల్లో పేర్కొన్నారు. మిగిలిన పనులన్నీ ఐదు శాతం నుంచి 30 శాతంలోపే జరిగినట్లు అధికారుల నివేదికలు చెబుతున్నాయి.

నిధులు కేటాయించిన ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు నిధులు లేకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు చేపట్టకుండా చేతులెత్తేస్తున్నారు. దీంతో మూడేండ్లుగా ఆధునీకరణ, మరమ్మతు పనులు నత్తనడికన కొనసాగుతున్నాయి. అప్పులు తెచ్చి పనులు చేపట్టిన ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లపై ఆర్థిక భారం పడుతోందని, పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఫలితంగా మూడు ఏళ్లుగా చేపట్టిన పనులతో పాటు కొత్తగా మంజూరు చేసిన ఆధునీకరణ పనులు కూడా ముందుకు సాగని పరిస్థితి నెలకొంది.

లవ్ జిహాద్ వలలో చిక్కుకోవద్దు

ఎమ్మెల్యే రాజాసింగ్ పిలుపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ ప్రతినిధి: దేశంలో లవ్ జిహాద్ పేరుతో పెద్ద ఎత్తున కుట్రలు జరుగుతున్నాయని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా హిందూ అమ్మాయిలను టార్గెట్ చేసి లవ్ జిహాద్ వైపు మళ్లిస్తున్నారని మండిపడ్డారు. ఘోరంగా హిందూ అమ్మా యిలను చంపేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. నేడు చాలా మంది అమాయక హిందూ మహిళలు లవ్ జిహాద్‌లో చిక్కుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై హిందూ సంఘాలు పోరాడుతున్నాయని, తాము చేస్తున్న ప్రయత్నాలకు హిందూ మహిళలు సహకరించా లని, రక్షాబంధన్ సందర్భంగా తనకు మాట ఇవ్వాలన్నారు.

ఆన్‌లైన్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమాచారం

పారదర్శకతకు పెద్దపీట

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ లబ్ధిదారులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని నేరుగా ఆన్‌లైన్‌లోనే తెలుసుకునేందుకు వీలు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఇందిరమ్మ ఇండ్ల వెబ్ సైట్‌లో ఈ మేరకు మార్పులు చేసి, లబ్ధిదారుల వివరాలు, ఇండ్ల పురోగతి, బిల్లుల చెల్లింపుల స్థితిగతులు వంటి అన్ని వివరాలు తెలుసుకునే అవకాశం కల్పించినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు. లబ్ధిదారులు కార్యాలయాలకు వెళ్లకుండా తమకు కావలసిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లోనే పూర్తి పారదర్శకంగా తెలుసుకునే అవకాశం కల్పించామని ఆయన పేర్కొన్నారు. వెబ్ సైట్ ద్వారా లబ్ధిదారుల ఫోన్ నెంబరు, ఆధార్ నెంబరు, రేషన్ కార్డు నెంబరు, అప్లికేషన్ నెంబర్లలో దేనితోనైనా సమాచారాన్ని చూసుకోవచ్చని ఆయన వివరించారు. వెబ్ సైట్‌లో సమాచారాన్ని తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ భాషల్లో అందుబాటులో ఉంచారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా ఇంతవరకు సుమారు 3 లక్షలకు పైగా ఇళ్లను మంజూరుచేయగా, పనులు వివిధ దశల్లో జోరుగా కొనసాగుతున్నాయి. ఇండ్ల మార్క్ అవుట్ దగ్గర నుండి పునాదులు, గోడలు, స్లాబ్ వేయడం వంటి నిర్మాణపు పనులకు సంబంధించిన ప్రతి అంశాన్ని కూడా పూర్తి పారద ర్శకంగా ఆన్‌లైన్ ద్వారానే చేపడుతున్న సంగతి తెలిసిందే. ఆన్‌లైన్‌లోని సమాచారం ఆధారంగానే లబ్ధిదారు లకు 4 విడతలుగా మొత్తం రూ.5 లక్షలు విడుదల చేస్తున్నారు. ఇటీవలి కాలంలో తమ ఇంటి నిర్మాణపు బిల్లు ఏ స్థాయిలో ఉన్నదీ, ఏ అధికారుల వద్ద ఉన్నదీ వంటి వాటితో పాటు ఇతరత్రా అనేక అంశాలపై లబ్ధిదారులు హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్టు డైర క్టర్లు, కలెక్టరేట్, ఎంపిడిఓ కార్యాలయాలకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులు కార్యాలయాల చు ట్టూ తిరగకుండా ఆన్‌లైన్‌లోనే చూసుకునేలా ఏర్పాట్లు చేసి న ట్లు తెలుస్తోంది.తమ బిల్లు ఏ కారణం చేత, ఎందుకు ఆగింద న్న విషయం కూడా లబ్ధిదా రులకు స్పష్టంగా తెలియడంతో వారు లోపాలను సరిదిద్దు కునేందుకు కూడా అవకాశం ఉంటుంది.

ఆన్‌లైన్‌లో ఇలా చూసుకొవాలి...

గృహనిర్మాణ శాఖ వెబ్‌సైట్‌లో 'అప్లికేషన్ సెర్చ్' బటన్ పై క్లిక్ చేయాలి. అందులో 'సెర్చ్ బై' అనే దానిపై క్లిక్ చేసి, ఆధార్, మొబైల్ తదితర వాటిలో దేని ఆధారంగా సమాచారం కోరుకుంటున్నారో, ఆ వివరాల ఆధారంగా, పూర్తి సమాచారం స్క్రీన్ పై కనిపిస్తుంది. లబ్ధిదారుని పూర్తి వివరాలతో పాటు, ఇంటి నిర్మాణపు పనులు ఏ దశలో ఉన్నాయి, బిల్లుల చెల్లింపు ఏ తేదీన జరిగిందన్న వివరాలు కూడా కనిపిస్తాయి. అంతే కాకుండా, లబ్ధిదారులకు సంబంధించిన సమాచారంలో లోపాలు ఆయా సందర్భాల్లో తీసిన ఫోటోలు సరిగా లేకపోవడం, బిల్లుల ఆమోదం ఏ అధికారి వద్ద ఉన్నదీ మొదలైన అన్ని అంశాలు ఇందులో కనిపిస్తాయి.

రిజిస్టర్డ్ పోస్టు నిలిపివేయలేదు

స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రిజిస్టర్డ్ పోస్ట్‌ను తపాలా శాఖ నిలిపివేస్తోందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై కేంద్రం స్పందించింది. 2025 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి రిజిస్టర్డ్ పోస్ట్‌ను నిలిపివేస్తున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని స్పష్టం చేసింది. రిజిస్టర్డు పోస్ట్ నిలిపివేయట్లేదని.. ఇది స్పీడ్ పోస్ట్‌లో విలీనం అవుతోందని స్పష్టం చేస్తూ.. పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఎక్స్ వేదికగా పేర్కొంది. గతంలో మాదిరిగానే రిజిస్టర్డు పోస్ట్‌లను సంబంధిత వ్యక్తులు నేరుగా వచ్చి డెలివరీ చేస్తారని, డెలివరీ రసీదు, రియల్ టైమ్ ట్రాకింగ్ ఉంటుందని తెలిపింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వినియోగదారులకు అత్యంత వేగవంతమైన, మెరుగైన సేవల్ని అందించడం, ట్రాకింగ్ విధానాన్ని సులభతరం చేయడం, అన్ని సేవలను ఒకే గొడుగు కిందకు తేవాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. రిజిస్టర్డ్ పోస్టు విధానాన్ని స్పీడ్ పోస్టులో విలీనం చేస్తూ ఇటీవల తపాలా శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ విధానం సెప్టెంబరు ఒకటి నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానుంది.

అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశాలు

దరఖాస్తులకు చివరి తేదీ ఆగష్టు 30

హైదరాబాద్, ఆంధ్రప్రభ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యాసంవత్సరానికి పలు విభాగాల్లో పీహెచ్‌డీ కోర్సుల దరఖాస్తుకు ఆహ్వానిస్తోంది. కామర్స్, ఇంగ్లిష్, తెలుగు, ఆర్థిక శాస్త్రం, చరిత్ర ప్రజా పరిపాలన, సామాజిక శాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, గణితం సబ్జెక్టుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు వర్సిటీ అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ చక్రపాణి వెల్లడించారు.

పంచాయతీ ఎన్నికల్లో జాప్యం

- నిలిచిపోయిన కేంద్రప్రభుత్వ గ్రాంట్లు
- హైకోర్టు విధించిన గడువులోగా ఎన్నికలు నిర్వహిస్తే... విడుదలయ్యే అవకాశం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: పంచాయతీ ఎన్నికలు ఆలస్యమవుతుండడంతో కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక గ్రాంట్లు వేలకోట్ల మేర నిలిచిపోతున్నాయి. ఇప్పటికే 2024-25 సంవత్సరానికి సంబంధించి పంచాయతీలకు రావాల్సిన రూ.1550 కోట్ల గ్రాంట్లను కేంద్రం నిలిపివేసింది. అదే సమయంలో ఈఏడాదికి మరో రూ.1450కోట్లు విడుదలకావాల్సి ఉంది. పంచాయతీలకు ప్రజలు ఎన్నుకు న్న పాలకవర్గాలు ఉంటేనే కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు విడుదలవుతాయి. రాష్ట్రంలోని పంచాయతీ సర్పంచ్‌లు, వార్డుమెంబర్ల పదవీకాలం 2024 ఫిబ్రవరి 31తో ముగిసింది. అప్పటి నుంచి పంచాయతీలు ప్రత్యేకాధికారుల పాలనలోనే కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైకోర్టు గడువు విధించిన సెప్టెంబరు 30లోగా ఎన్నికలు నిర్వహిస్తే కేంద్రం నిలిపివేసిన గ్రాంట్లు విడుదలయ్యే అవకాశముందని పంచాయతీరాజ్‌వర్గాలు చెబుతున్నాయి. కాగా.. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అసెంబ్లీలో బిల్లును ఆమోదించడంతోపాటు.. గత ప్రభుత్వం తీసుకువచ్చిన పంచాయతీరాజ్ చట్టం-2018కి సవరణ చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది. ఆ ఆర్డినెన్స్‌ను గవర్నర్ రాష్ట్రపతి ఆమోదానికి పంపడంతో పెండింగ్‌లో ఉంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌పై కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వాదన మరోలా ఉంది. ప్రభుత్వం బీసీలకు ప్రతిపాదిస్తున్న 42శాతం రిజర్వేషన్లలో పది శాతం ముస్లింలు ఉన్నారని బీజేపీ నేతలు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 30వ తేదీకి ఇంకా నెలా పది రోజుల గడువు మాత్రమే ఉండడంతో స్థానిక ఎన్నికల నిర్వహించే అంశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.